జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం, మే 29, 2024 | పేజీలు : 08



## ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గమైన చర్య

- నా ఫోన్ ట్యాపింగ్ చేయడంపై హైకోర్టులో రిట్ పిటిషన్ వేస్తా
- మానకొండూర్ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ

కరీంనగర్, మే 28, (ప్రజాజ్యోతి): పది సంవత్సరాలు అధికారంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, వారి కుటుంబ సభ్యులు ప్రతిపక్ష పార్టీ నాయకులు స్వంత పార్టీ నాయకులు, కుటుంబ సభ్యుల ఫోన్లతో సహ ట్యాపింగ్ చేయడం దుర్మార్గమైన చర్య అని మానకొండూర్ శాసనస భ్యులు, జిల్లా మిగతా 2లో..

# కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- కౌంటింగ్ కేంద్రం వద్ద సకల ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలి
- ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రారంభం
- ప్రతి రౌండ్ కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి
- పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే –28: జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగ ళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారు లతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధి కారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ జూన్ 4న నిర్వహించు పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కు సకల ఏర్పాట్లు పూర్తిచేయాలని, కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద అవస రమైన సౌకర్యాలు కల్పించా లని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా చూసుకోవాలని, గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ మిగతా 2లో..



## సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**అధిక శబ్దం చేసే 86 ద్విచక్ర వాహన సైలెన్సర్లు ధ్వంసం**

సిరిసిల్ల, మే 28, (ప్రజాజ్యోతి): ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలె న్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహన దారుడితో పాటు మార్పు చేసిన మెకాని కిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతా యని(జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ సందర్భంగా హెచ్చరించారు. జిల్లాలో గత నెల రోజుల వ్యవధిలో నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అధిక శబ్దం చేసే 86 ద్విచక్ర వాహన సైలెన్సర్లను గుర్తించి , మరోమారు మిగతా 2లో..



## ఎల్లమ్మ సిద్దోగంలో పాల్గొన్న మాజీమంత్రి కేటీఆర్


టేస్కాబ్ చైర్మన్ కొండూరి 2లో..

## యశోద ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్

మొట్టమొదటిసారి మెదడు రక్తనాళాల్లో స్టంట్ వేసిన వైద్యులు



2లో..

## ఎల్లమ్మ సిద్దోగంలో పాల్గొన్న మాజీమంత్రి కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

గంభీరావుపేట మే 28 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఎల్లమ్మ సిద్దోగంలో మాజీ మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించరు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు టేస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్ తోట ఆగయ్య సేస్ డైరెక్టర్ నారాయణరావు జడ్పిటిసి ఎంపీపీ గౌడ సంఘ సభ్యులు పాపగారి యాదగిరి గౌడ్ మల్లు గారి నర్సగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

మొదటిపేజీ తరువాయి..

వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో మంగళవారం రోజున సిరిసిల్ల బై పాస్ ప్రాంతంలో ధ్వంసం చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని, శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా తనీఖీలు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించుకోవాలి, ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నా వాహనాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..వాహణలకు సైలెన్సర్ మార్పు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నా వారి సమాచారం సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్.ఐ 8712656441 , వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ 8712656440 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు..జిల్లాలో నిబంధనలు విరుద్ధంగా వాహనాలకు సైరన్లు బిగిస్తే వాహనాలు సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్లు బిగించిన 05 వాహనాలపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ రఘుపతి, ట్రాఫిక్ ఎస్ఐ రమేష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గమైన చర్య

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ కమిటీ అద్యక్షుడు డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ మాజీ ఐజి రాధాకిషన్ రావు వారి వాంగ్మూలంలో నా పేరు చెప్పడం చాలా బాధాకరం అని అన్నారు. ప్రతిపక్ష నాయకులు ఫోన్లు ట్యాపింగ్ చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. నేను రాజకీయాల్లో సేవ చేయడానికి వచ్చిన వాడిని అనో, నా లాంటి చదువుకున్న వ్యక్తి ఒక డాక్టర్ ని ఫోన్ ట్యాపింగ్ చేశారు అని తెలువడంతో చాలా బాధపడ్డానని తెలిపారు. కొన్ని కొన్ని సందర్భాల్లో నా మిత్రులతో, కుటుంబ సభ్యులతో మాట్లాడిన విషయాలు వేరే వాళ్లకు తెలిసినప్పుడు నాతో ఉండే పీఏని కొంతమంది సన్నిహితులను కూడా అనుమానించాల్సి వచ్చింది కానీ నిన్న నా ఫోన్ ట్యాపింగ్ జరిగింది అని తెలియడంతో చాలా బాధపడ్డానని వాపోయారు. రాజకీయ నాయకులు ఫోన్లు కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిజినెస్ పర్సన్ల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేసి బ్లాక్మెయిల్ చేసి వేల కోట్ల రూపాయలు సంపాదించారన్నారు. ఫోన్ల ట్యాపింగ్ ద్వారా ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేస్తాం అని విర్రవిగిన కెసిఆర్ కుటుంబానికి ప్రజలు మొన్నటి ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పారని అన్నారు. నేను జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నీహితుడిగా ఉండి జిల్లాలో పార్టీ బలోపేతం కోసం పనిచేసిన కానీ ఏ రోజు కూడా అక్రమ వ్యాపారాలు, భూ దందాలు, ఇసుక దందాలు చేసిన వాడిని కాదన్నారు. నా ఫోన్ ట్యాపింగ్ చేసి ఈరోజు వాళ్ళు సాధించింది ఏమిలేదు కానీ ప్రజాస్వామ్యంలో ఇటువంటి నీచ నికృష్ట చర్యలు సరైనవి కావు అని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. నా ఫోన్ ట్యాపింగ్ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రినీ, డీజీపిని కలిసి పిర్యాదు చేస్తానని, హైకోర్టులో కూడా రిట్ పిటిషన్ దాఖలు చేస్తానని తెలిపారు.

# కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

హాల్ లో నిర్దేశిత రౌండ్ల వారీగా కౌంటింగ్ కట్టుదిట్టంగా పూర్తి చేయాలని, ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత సంబంధిత టేబుల్ ల కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, అనంతరం ఈవిఎం యంత్రాల ఓటింగ్ లెక్కింపు ప్రారంభించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ సకాలంలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు సమన్వయం తో పనిచేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా కౌంటింగ్ నిర్వహించే విధంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లకు సరిపడ త్రాగునీరు, భోజనం వసతి కల్పించాలని అన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అదేవిధంగా కౌంటింగ్ కేంద్రం వద్ద స్పీడ్ తో కూడీన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు.




కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్ తీసుకొని వెళ్లడానికి వీలులేదని అన్నారు. ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఫలితాలు ప్రకటించేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రౌండ్ ఫలితాలను ప్రకటించేందుకు ఒక జిల్లా సీనియర్ అధికారిని మీడియా సెంటర్ లో ఇంచార్జి గా నియమించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో సదుపాయాలను పరిశీలించి కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నట్లు ధృవీకరణ పత్రం సమర్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులకు, రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం ఈవీఎం యంత్రాలను గోడౌన్ కు తరలించేందుకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేసుకోవాలని అన్నారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ,కౌంటింగ్ సక్రమంగా నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని అన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన పోలైన ఈవీఎం యంత్రాలను గోడౌన్ కు పటిష్ట భద్రత మధ్య తరలించాలని అన్నారు. ఈ సమావేశంలో సహాయ రిటర్నింగ్ అధికారులు బి.గంగయ్య, హనుమా నాయక్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యశోద ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్



ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో : జగిత్యాల జిల్లాకు చెందిన ప్రణిత 33 సంవత్సరాలు అనే మహిళకు కోత లేకుండా మెదడులోని రక్తనాళానికి అరుదైన ఆపరేషన్ నిర్వహించినట్లు యశోద ఆసుపత్రి హైదరాబాద్ వైద్యులు డాక్టర్ మోహన్ కృష్ణ న్యూరాలజిస్ట్, డాక్టర్ శ్రీహరిష్ రేడియాలజిస్ట్ కరీంనగర్ లోని యశోద కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలియజేశారు. గత 4 సంవత్సరాల నుండి తల నొప్పి, తల తిప్పడం మరియు వాంతుల సమస్యలతో బాదపడుతున్న మహిళ కరీంనగర్ లోని అనేక ఆసుపత్రులను సంప్రదించిన తర్వాత మందులతో తగ్గదని, మెదడులో నీరు చేరిందని దాన్ని ఆపరేషన్ ద్వారా తీసివేసి జీవితకాలం మందులు వాడాల్సి ఉంటుందని ఇక్కడి వైద్యులు తెలిపారని, దానికి భయపడి హైదరాబాద్ యశోదకు వస్తే పూర్తి నిర్ధారణ చేసి, ఇది ఇంటియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్టెన్షన్ అని గుర్తించామని తెలిపారు.దీని వల్ల మెదడులో ఒత్తిడి పెరుగుతుందని కొద్దిరోజులుగా కళ్ళు మసకబారుతున్నాయని పిర్యాదు చేసిందని తెలిపారు. దీనితో దృష్టికి కారణమయ్యే నరాల వాపుకు దారితీసి దృష్టి తగ్గుతుందని తెలిపారు. ఇది మందులతో తగ్గక పోగా ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఆపరేషన్ చేయడానికి నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రక్రియలో చిన్న పరికరం ద్వారా స్టంట్ ను తొడలోని రక్తనాళం ద్వారా దేహంలోకి పంపి, ప్రభావితమైన సైనస్ అమర్చడం జరుగుతుంది. దీని వల్ల రక్తప్రవాహం మెరుగుపడి పుర్రెలో ఒత్తిడి తగ్గడం జరుగుతుందని వివరించారు. రోగికి ఎటువంటి కోత, నొప్పి లేకుండా త్వరగా కోలుకునే విధంగా మొట్టమొదటిసారిగా విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించామని, స్టంట్ వేసిన తర్వాత అప్పటికప్పుడు నొప్పి నుంచి ఉపశమనం పొందిందని, మూడు రోజుల డిశ్చార్జి తర్వాత పూర్తిగా కోలుకుందని తెలిపారు...

# కౌంటింగ్ నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలి

- **కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**
- **కౌంటింగ్ హాల్ లో సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలి**
- **కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మే –28: పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత కౌంటింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జూన్ 4న ఉదయం 8 గంటలకు జేఎన్టీయు కళాశాల నందు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అన్నారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తుంచుకోవాలని, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, కౌంటింగ్ హాల్లో అధికారులు, సిబ్బంది మౌనంగా ఉండాలని, ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికీ ప్రశాంతంగా లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రానికి ప్రతి ఒక్కరూ తప్పని సరిగా గుర్తింపు కార్డు తీసుకుని రావాలని, కౌంటింగ్ ఏజెంట్లతో ఎటువంటిసంభాషణలు పెట్టుకోవద్దని, ప్రశాంతంగా వ్యవహరించా లని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్ కు ముందస్తుగా కంట్రోల్ యూనిట్ లను హమాలీలు తీసుకుని వస్తారని, ప్రతి 2 టేబుళ్ళకు ఒక హమాలీ ఉంటారని, వారికి డ్రెస్ కోడ్ ఉంటుందని, ప్రతి టేబుల్ వద్ద వారికి కేటాయించిన కంట్రోల్ యూనిట్లు మాత్రమే చెక్ చేసి కౌంటింగ్ చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్లో 14 కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారని, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కి 3 రిజర్వ్ బృందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. కంట్రోల్ యూనిట్ లెక్కింపు ప్రారంభానికి ముందు కంట్రోల్ యూనిట్ పూర్తిగా చెక్ చేసుకోవాలని, కంట్రోల్ యూనిట్ యొక్క పింక్ సీల్, గ్రీన్ ఫీల్డ్ చెక్ చేసి కౌంటింగ్ ఏజెంట్లకు చూపించాలని, కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు సరి చూసుకోవాలని, తేడా వస్తే వెంటనే సదరు కంట్రోల్ యూనిట్ ను సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కంట్రోల్ యూనిట్ లో క్లాక్ ఎర్రర్ వస్తే కొత్త బ్యాటరీ వేసి ఆన్ చేయాలని, అప్పటికి క్లాక్ ఎర్రర్ వస్తే సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని, కంట్రోల్ యూనిట్ లో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని అన్నారు. కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు ట్యాలీ చేసుకొని రిజల్ట్ బటన్ ప్రెస్ చేయాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపించి వాటిని నిర్దేశించిన నమూనాలో నమోదు చేయాలని, 14 టేబుల్ వద్ద కౌంటింగ్ పూర్తయిన తర్వాత, ఆ రౌండ్ వివరాలు సహాయ రిటర్నింగ్ అధికారి వెల్లడించిన తర్వాత మాత్రమే తదుపరి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ యూనిట్ల ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత వివి ప్యాట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని , వివి ప్యాట్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం సర్వీస్ ఓటర్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన పది మంది ఆపరేటర్లతో పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ఈ.టి.పి.బి.ఎస్ విధానం ద్వారా సర్వీస్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పక్కాగా నిర్వహించా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య, మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్, కౌంటింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ బాధ్యులను శిక్షించాలి

### పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్

కోరుట్ల మే 28 ప్రజాజ్యోతి : గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడి గత అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఓటమికి కారణం అయిన వారిని గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ డిమాండ్ చేశారు. ఇలాంటి సిగ్గుమాలిన వ్యవహారానికి పాల్పడడం దుర దృష్టకరమన్నారు. మంగళవారం జువ్వాడి కృష్ణారావు నివాసం జువ్వాడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాపింగ్ చేయడమే కాకుండా కోరుట్ల నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి 2023 నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతల కదలికలను ముందుగానే గుర్తిస్తూ వారి యొక్క అనుచరులను అడుగడుగున భయభ్రాంతు లకు గురి చేసినారని. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ లు డబ్బులు ముట్ట చెప్పుతూ బాండ్ పేపర్లు



రాయించుకుంటూ ప్రజలను, కౌన్సిలర్లను, నాయకుల బలవంతంగా పార్టీలో చేర్చుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేస్తూ వాట్సాప్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్ లాంటి ఫేక్ ఐడి లను సృష్టించి జువ్వాడి నర్సింగారావు నైతికతను దెబ్బతీసే విధంగా వ్యవహరించారని అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ ఎన్నికల్లో ఎవరిని కలుస్తున్నారో పక్కా సమాచారంతో వాళ్లను ముందస్తుగా వారి ఫోన్ లను ట్యాపింగ్ చేసి కాంగ్రెస్ పార్టీ ఓటమికి కారణమయ్యారనీ అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాపింగ్ చేయడం వల్లే కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం జరిగిందని దీనికి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాజీ మంత్రులు హరీష్ రావు కేటీఆర్ కోరుట్ల ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ రాజీనామా చేయాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్రధారులు సూత్రధారులు ఎవరైతే ఉన్నారో వాళ్ళందర్నీ ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షపడే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నామన్నారు. అనంతరం వారు ఆర్డీఓ ను కలిసి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పాల్గొన్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, పెరుమాండ్ల సత్య నారాయణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్ ఏలేటి మహిపాల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఎండిఅన్వర్ లోకిని వెంకీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘ లింగం పట్టణ ప్రధాన కార్యదర్శి నజ్జు మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్య నారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్త మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం మాజీ కౌన్సిలర్ ఖయ్యూమ్ పసుల కృష్ణ ప్రసాద్ తుపాకుల బాజన్న మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం డి రజి ఏఆర్ అక్బర్ సోగ్రాభి చిట్యాల లక్ష్మీనారాయణ బలిజ శివ వోలపు రాజేష్ గ డే ల అశోక్ దండిక కిషోర్ చిట్యాల సందీప్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల కొనుగోలులో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

ఎల్లారెడ్డిపేట, మే 28 ప్రజా జ్యోతి –: విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్ సూచించారు.మంగళవారం ఎల్లారెడ్డిపేట మండలం లోని వెంకటాపూర్ , పదిర గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో వేసే పంటలకు సంబంధించి రైతులు లూజుగా ఉన్న సంచిలోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, విత్తనాలు కోనుగోలు చేసిన దుకాణం నుంచి రశీదును తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.వి త్తన ప్యాకెట్,బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచాలని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, తీసుకున్న బిల్ మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్ ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు . విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, కాలం ముగిసిన తేదీ చూసుకోవాలని, గ్రామంలో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు తమకు తెలపాలని వారు సూచించారు. పక్క జిల్లా నుంచి, పక్క రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు, లూస్ విత్తనాలు కొని మోసపోవద్దని రైతులకు వారు సూచించారు. వెంకటాపూర్ లోని ఒక విత్తన డీలర్ షాపును సందర్శించి , విత్తన అమ్మకాల



రిజిస్టర్ ని పరిశీలించారు.అక్కడ ఉన్న రైతుల తో మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన తరువాత ఖచ్చితంగా రశీదు తీసుకోవాలని సూచించారు. అవగాహన కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

# రాచర్ల కాలేజీ వద్ద రోడ్డు ప్రమాదం

### హెల్మెట్ లేనందునే తలకు తీవ్ర గాయాలు
### ముందు వెళ్తున్న బైకును ఢీ కొట్టిన పల్సర్ బైక్

ఎల్లారెడ్డిపేట, మే 28 ప్రజా జ్యోతి –: రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన నైలకంటి సతీష్ (37) కు రాచర్ల కాలేజీ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఎల్లారెడ్డిపేట – గొల్లపల్లి ప్రధాన రహదారిపై వెళుతున్న రెండు ద్విచక్ర వాహనాలు ముందుగా వెళుతున్న బైకు (TS02EA 8579) రాచర్ల కాలేజీలోనికి వెళ్లేటప్పుడు వెనకనుంచి వెళ్తున్న నైలకంటి సతీష్ బైకు ( పల్సర్ బైక్ TS23 G 2370) అతివేగంగా ముందు ఉన్న బైకును ఢీకొట్టగా హెల్మెట్ లేనందున నైలకంటి సతీష్ కు తలకు తీవ్ర గాయాలయ్యాయి,ముందు వెళ్తున్న బైక్ వాళ్ళకు స్వల్ప గాయాలయ్యాయి,అటుగా వెళుతున్న బొప్పాపూర్



మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండ రమేష్ 108 కు ఫోన్ చేసి స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు, తన జేబులో ఉన్న ఆధార్ కార్డు సహాయంతో దుమాల గ్రామానికి చెందిన వ్యక్తి అని తెలుసుకొని దుమాల మాజీ సర్పంచ్ కి ఇట్టి విషయాన్ని కొండ రమేష్ తెలియజేసి తన బంధువులకు తెలపమన్నారు.



## ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు

జమ్మికుంట, మే28( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణ కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో లోహియ ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ రైతులకు ఆయిల్ పామ్ సాగు,లాభాలు, మార్కెటింగ్ విధానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో లోహియా ఎడిబుల్ ఆయిల్ కంపెనీ టెక్నికల్ అడ్వైసర్ రంగనాయకులు రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై కులంకుశంగా వారికి వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కెవికె హెడ్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. వేంకటేశ్వర రావు వివిధ అంతర పంటల వలన పొందే లాభాల్ని వివరించారు. జిల్లా ఉద్యాన అధికారి బండారు శ్రీనివాస్ వివిధ రకాల సబ్సిడీలను రైతులకు క్షుణ్ణంగా వివరించారు..అనంతరం లోహియా ఎడిబుల్ ఆయిల్ కంపెనీ అధినేత సిద్ధాంథ్ లోహియా పాల్గొని ముందుగా పంట తీసిన రైతులకు ఇతర దేశాల్లో సాగు చేసే తోటలను చూపిస్తామని హామి ఇచ్చారు..ఈ కార్యక్రమంలో సుమారు 220 మంది రైతులు, 4 గురు ఉద్యాన అధికారులు కెవికె శాస్త్రవేతలు పాల్గొన్నారు.





## ఖని లో ముందస్తు హనుమాన్ జయంతి

గోదావరిఖని, మే 28 (ప్రజా జ్యోతి) వైశాఖ మాసం చివరి మంగళవారం పురస్కరించుకొని గోదావరిఖనిలో ముందాసుగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. రామగుండం స్థానిక కాకతీయ నగర్ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు బూర్ల గణేష్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.11 రకాల పండ్లు ,పంచామృతాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం 11 సార్లు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష పరులు పూట్కూరి రాజా, శ్రీనివాస్ గౌడ్, సట్ట తిరుపతి, సొల్లు సునీల్, వేమునూరి రాజు, కొమ్మరాజుల అజయ్, గరిగంటి రవితేజ, దిగువ సాయి, కొల్లూరి మధుకర్, గంప అనిల్, గరిగంటి సంపత్ పాల్గొన్నారు.

### పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా
## కొండగట్టులో ఆర్జిత సేవలు రద్దు



మల్యాల, మే 28 (ప్రజా జ్యోతి) మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో జూన్ 1 తేదీ శనివారం పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఉత్సవాలకు అధిక సంఖ్యలో దీక్ష స్వాములు భక్తులు స్వామిని దర్శించుకుంటారు కావున మే 29 బుధవారం రోజు నుండి జూన్ 1 తేదీ శనివారం వరకు అన్ని ఆర్జిత సేవలను రద్దు పరుస్తున్నట్లు ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తి పై ఫిర్యాదు

జమ్మికుంట, మే28( ప్రజా జ్యోతి): ఇల్లందకుంట గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించగా ఇల్లందకుంట ఏడవ వార్డు ఎస్సీ కాలనీలోని మంచినీటి బావి చుట్టుపక్కల ఉన్న సుమారు 120 గజాల ప్రభుత్వ స్థలాన్ని శనిగరపు ప్రభాకర్ ఆక్రమించినట్లు మాజీ వార్డు సభ్యులు మారేపల్లి ప్రశాంత్ పిర్యాదు చేసారు..ఈ సందర్భంగా మారేపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ ఏడవ వార్డులోని మంచినీటి బావి చుట్టూ ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని సుమారు 120 గజాలు శనిగరపు ప్రభాకర్ ఆక్రమించాడని దానిని అధికారులు వెంటనే పరిశీలన చేసి ప్రభుత్వ స్థలాన్ని తన సొంత అవసరాలకు కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందించినట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో మారేపల్లి ప్రశాంత్, శనిగరపు మధు, గంగారం మహేష్, కొత్తూరు రవీందర్, చాతల హరీష్, మారపల్లి వంశీ, నరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.





## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

**వ్యవసాయ అధికారి దుర్గరాజు**

రుద్రంగి మే 28 ప్రజా జ్యోతి: నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవువని వ్యవసాయ అధికారి దుర్గరాజు అన్నారు.. సోమవారం రుద్రంగి మండలంలోని పలు విత్తనాల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాల డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని తెలిపారు..నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్ప వన్నారు.విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రసీదు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. విత్తన రిజిస్టర్ తో పాటు బిల్ బుక్కులు రాయడం పాటించాలని సూచించారు..అంతేకాకుండా స్టాక్ బోర్డు ప్రదర్శించాలన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న టిప్పర్ వాహనం



సుల్తానాబాద్ మే 28 (ప్రజా జ్యోతి) బస్టాండ్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న మంథని డిపోకు చెందిన బస్సును ఢీకొన్న టిప్పర్ వాహనం వివరాల్లోకి వెళితే మంగళవారం సుల్తానాబాద్ బస్టాండ్ నుండి బయటికి వెళ్తున్న టిఎస్ 22 జెడ్ 0071 గల ఆర్టీసీ బస్సు కరీంనగర్ వైపు వెళ్తుండగా మూల మార్పు వద్ద పెద్దపెల్లి వైపు వేగంగా వస్తున్న టీఎస్ 36 టిఏ 3441 గల టిప్పర్ వాహనం బస్సును ఢీకొట్టగా అందులో ఉన్న ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై శ్రావణ్ కుమార్ కేసును నమోదు చేసుకుని దర్యాప్తే చేస్తామని తెలియజేశారు.

## జీలుగ విత్తనాల కోసం రైతులు బారులు



జమ్మికుంట,మే28( ప్రజా జ్యోతి): జీలుగ విత్తనాల కోసం రైతులు మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని రైతు సేవాకేంద్రం వద్ద బారులుతీరారు. పదేండ్లుగా లేని ఇబ్బందులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే చుక్కలు చూపిస్తుందని రైతులకు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయక తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం జీలుగ విత్తనాలు అందించడంలోనూ రైతులకు అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు.ప్రభుత్వం ఒక పక్క రైతులకు ఇబ్బందులు కలగడం లేదని చెబుతున్నా రైతులకు మాత్రం ఇబ్బందులు తప్ప లేదంటున్నారు.

### బద్ది పోచమ్మను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, మే 28, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో గల బద్ది పోచమ్మ అమ్మవారిని మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉంటూ సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలని వేడుకున్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**





రాజన్న సిరిసిల్ల, మే 28, (ప్రజాజ్యోతి): ప్రత్యామ్నాయ పంటలో సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో యాసంగి సీజన్ 2023-24 విత్తిన పైరు విస్తీర్ణములకు స్థిరీకరణ సమన్వయ సమావేశం నిర్వహించారు. మండల స్థాయిలో వివిధ అధికారులతో చర్చించి పంటల వారీగా స్థిరీకరించబడిన విస్తీర్ణం పరిగణలోకి తీసుకొని జిల్లాస్థాయి పైరు విస్తీర్ణములను తయారు చేయడం జరిగిందని అధికారులు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ యాసంగి సీజన్ లో జిల్లాలో మొత్తం 1,78,574 ఎకరంలు సాగు జరిగిందని, ఇందులో అత్యధికంగా 97.8 శాతం మేర వరి పంట సాగు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత సీజన్లో భూగర్భ నీటి వనుల ద్వారా 1,51,100 ఎకరాలకు, ఉపరితుల జల వనరుల ద్వారా 27,474 ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందని అన్నారు. జిల్లాలో రాబోయే వ్యవసాయ సంవత్సరంలో వరికి ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్, పండ్ల పెంపకం, కూరగాయల సాగు మొదలగు వాటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ సబ్సిడీలను రైతులకు వివరిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగు అధికంగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి జ్యోతి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ టాపింగ్ విషయంపై చర్యలు తీసుకోవాలి

**ఆర్డీవో కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుల వినతిపత్రం అందజేత**



మెట్ పల్లి ప్రతినిధి మే 28 (ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ వారి ఆధ్వర్యంలో మెట్ పల్లి ఆర్డీవో కార్యాలయంలో ఫోన్ టాపింగ్ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఫోన్ టాపింగ్ విషయంలో బిఆర్ఎస్ నాయకులపై అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టణ కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగారావు ఫోన్ టాపింగ్ వ్యవహారంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై చర్యలు తీసుకోవాలన్నారు. వారు ఫోన్ టాపింగ్ చేయడం వలన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న జువ్వాడి నర్సింగారావు ఎవరితో మాట్లాడుతున్నారో పూర్తిగా తెలుసుకొని ప్రచారానికి అడ్డుకట్ట వేశారని, దీనివలన శాసనసభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థిగా ఓటమి చెందారని అన్నారు. జువ్వాడి నర్సింగారావు మద్దతు తెలుపుతున్న వారిపై భయభ్రాంతులకు గురిచేసి కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులుగా కల్వకుంట్ల సంజయ్ గెలవడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఎన్నిక రద్దు చేయాలని, అలాగే మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ లపై చర్యలు తీసుకొని ఎమ్మెల్యే ఎన్నికను రద్దు చేయాలని వినతి పత్రం అందించి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జట్టి లింగం, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి ,మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి ,కౌన్సిలర్ యమ రాజయ్య ,మరి సహదేవ్ ,కోఆప్షన్ మార్గం గంగాధర్, మాధవరెడ్డి, తుమ్మనపల్లి రాంప్రసాద్, ఎర్రోళ్ల హనుమాన్లు, పిప్పర రాజేష్ ,పూదరి నర్సాగౌడ్, యూత్ అధ్యక్షు జెట్టి లక్ష్మణ్, కొమ్ముల సంతోష్ రెడ్డి, ప్రవీణ్, షేక్ ,మామ చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ , గురుడు తిరుపతి, కోట దుర్గ రాజ్, సురేష్ ,నరేష్, శంకర్, నరహరి, లింగారెడ్డి, ప్రసాద్, ప్రవీణ్ ,ఆనంద్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ కు ఘన నివాళి



రాజన్న సిరిసిల్ల, మే 28, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఆవునూరి దయాకర్ రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆవునూరి దయాకర్ రావు మాట్లాడుతూ తెలుగుజాతిని ప్రపంచ నలుమూలల తెలియజేసిన గొప్ప మహనీయుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. కూడు, నీడ, గుడ్డ అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా స్ఫూర్తిని కలిగించారన్నారు. తాను ప్రవేశపెట్టిన పథకాలు ఎన్నో ప్రజలకు అందించడం జరిగిందని, అలాగే పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేయడం, స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కును కల్పించడం, రెవెన్యూ డివిజనాలను ఏర్పాటు చేయడం, చేనేత కార్మికులకు సబ్సిడీ కరెంటును అందించడం, పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కిందన్నారు. ఆయన చేసిన పనులను స్మరిస్తూ ఈరోజు ఆయన 101వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, రానున్న రోజుల్లో ఆయన చూపిన బాటలో నడుస్తూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికై పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మచ్చ ఆంజనేయులు, టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి, నక్క రాజయ్య, చేట్కూరి నారాయణ గౌడ్, కదారి రాంరెడ్డి, బింగి వెంకటేశం, లక్ష్మణ్, దత్తాద్రి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో ఘనంగా ఎన్టిఆర్ జయంతి వేడుకలు



గోదావరిఖని, మే 28 (ప్రజా జ్యోతి) రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మంగళవారంఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక గాంధీనగర్ లోని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్(టి ఎన్ టి యు సి) కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి యూనియన్ నాయకులు నిమ్మ కాయలు ఏడుకొండలు హాజరై జెండా ఆవిష్కరించారు. టిఎన్టియుసి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు ముదిగంటి దామోదర్ రెడ్డి హాజరై ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సింగరేణి టిఎన్ టియు సి అండ్ ఆఫీసు ఇంచార్జి పెగడపల్లి రాజనర్సుకేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో పేషెంట్స్ కు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు కళా రంగంలో విభిన్న పాత్రలు పోషించి సమాజ హిత పాత్రలు చేసి ప్రజల మనసుల్లో నిలిచిపోయారన్నారు. 9నెలల అనతి కాలములోనే కూడు గూడు,గుడ్డ అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి పెద్దపల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు సల్ల రవీందర్, చిటికెల రాజలింగం సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ డిప్యూటీ సెక్రటరీ, పెగడపల్లి రాజనర్సు సింగరేణి టి ఎన్ టియు సి అండ్ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కోశాధికారి అండ్ ఆఫీసు ఇంచార్జ్, సిహెచ్ మల్లయ్య ఆర్జి 2 సింగరేణి టిఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్, కనకం పోచమ్మల్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గుండెబోయిన ఓదెలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నరెడ్డి స్వరాజ్యం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి, బరిగల కళావతి రాష్ట్ర మహిళా కార్యదర్శి, మాటేటి లక్ష్మి టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షురాలు, చిట్యాల అశ్విని రాష్ట్ర మహిళా కార్యదర్శి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బెక్కం వీరేందర్, సంగెపు రాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కామెరా రాజబాబు సీనియర్ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు, రామగిరి రాజేశ్వరి తెలుగుదేశం పార్టీ సీనియర్ టౌన్ కార్యదర్శి, బండారి స్రవంతి పెద్దపల్లి పార్లమెంట్ కార్యదర్శి, కొండి శ్రీనివాస్ ఆర్జి 2 టిఎన్టిసి ప్రచార కార్యదర్శి, బీసీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు, సుందిళ్ల స్వామి టౌన్ ఎస్సీ సెల్ కార్యదర్శి, బండారి రాజకుమార్ పాల్గొన్నారు.



## శ్రీ ఆంజనేయ స్వామి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, మే 28, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో హనుమాన్ పెద్ద జయంతిని పునస్కరించుకొని హనుమాన్ సేవ సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ నగరేశ్వర స్వామి వారి దేవాలయం నుండీ నిర్వహించిన హనుమాన్ శోభ యాత్రలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉంటూ సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలని వేడుకున్నారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, నాయకులు సంఘ స్వామి యాదవ్, చిలుక రమేష్, కనికరపు రాకేష్, నామాల లక్ష్మీరాజు, పుల్కం రాజు, దాడి మల్లేశం, హనుమాన్ భక్తులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విప్ ఆదిని కలిసిన వెలిచాల రాజేందర్



వేములవాడ, మే 28, (ప్రజాజ్యోతి): కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు మంగళ వారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులతో, కార్యకర్తలతో సరదాగా ముచ్చటించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తన విజయం కోసం కష్ట పడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ధన్య వాదాలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెలిచాల రాజేందర్ రావును ఘనంగా సత్కరించారు.

### చిలుక జ్యోతిష్కుల వలలో
## గ్రామంలోని అమాయక ప్రజలు

గంభీరావుపేట మే 28 (ప్రజా జ్యోతి): గ్రామాల్లో అమాయక ప్రజలను ఆసరగా చేసుకొని ఒక్క రూపాయితో జ్యోతిష్యం చెబుతామంటూ వారి మాయమాటలతో వేల రూపాయలు దండుకుక పోతూ అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్న చిలుక జ్యోతిష్యులు. గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాల్లో జ్యోతిష్కుల వలలో పడి మోసపోతున్న అమాయక ప్రజలు ఎందరో. మొదటగా ఒక్క రూపాయి కే గృహ దోషం, వాస్తు దోషం, నర దోషల జాతకం చెబుతా మంటూ గ్రామంలో తిరుగుతూ ఇంటిలో మగవారు లేనిది గ్రహించి అమాయకులను ఎంచుకొని. వారి మాయ మాటలతో ప్రజలను వలలో వేసుకొని దోషం తొలిగించాలి. అంటూ వారు ఇచ్చే ఉంగరాలకు యంత్రాలకు వేలల్లో రూపాయలు దండుకొని. అంతటితో వదలకుండా పలానా వారంన చెప్పిన పలానా చోటికి రావాలంనీ అక్కడ వృక్ష వేర్లు తియాలంటూ ఇలా వారి చేతుల్లో మోసపో



తున్న అమాయకులు ముఖ్యంగా మూఢనమ్మ కాలనీ నమ్ముతూ మహిళలే. బయటకి చెప్పుకొని వారెందరో. అమాయక ప్రజలను ఇకనైనా వారి చేతుల్లో మోసపోకుండా మారుతున్న పరిజ్ఞాన దృశ్య సంబంధిత అధికారులు అమాయక ప్రజలను మేలుకొలుపలని పలువురు గ్రామాల్లో చర్చించుకుంటున్నారు.

# విజయవంతంగా కొనసాగుతున్న క్రీడా శిక్షణ శిబిరాలు



ఇల్లంతకుంట మే 27 (ప్రజా జ్యోతి)వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలతో రేపటి యువతరం సరికొత్త మార్గదర్శ కాలై ముందుకు నడుస్తారని ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ ప్రతినిధులు అభిప్రాయన్ని వ్యక్తం చేసారు.మండల కేంద్రంలో ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని ఈ నెల 5వ తేదిన ప్రారంభించి 23రోజులకు చేరుకున్నది.వచ్చే నెల జూన్ మొదటి వారం వరకు ఈ శిక్షణ శిబిరం కొనసాగుతుందని నిర్వహకులు తెలిపారు.ప్రతి రోజు శిక్షణ లో ఉదయం , సాయంత్రం శిక్షణకు వచ్చే క్రీడాకారులకు,అరటి పండ్లు , రక్షిత మంచినీటి సదుపాయం కల్పించడం జరిగిందని పోలీస్ శాఖ పోలీస్ గ్రౌండ్ ను ఉచిత శిక్షణ శిబిరానికి వారి క్రీడా మైదానంను ఇవ్వడానికి అభ్యంతరం తెలిపి సహకరించక పోయిన వ్యవసాయ మార్కెట్ ప్రక్కన ఓపెన్ ప్లాట్ లలో క్రికెట్ , మరియు ప్రభుత్వ పాఠశాలలలో కబడ్డి , వాలీబాల్ అటలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు. ఇల్లంతకుంట మండలంలో ప్రతిభ కలిగిన క్రీడా కారులు ఉన్న సరైన ప్రోత్సాహం లేక పోవడంతో ఏవరు కూడ తమ సత్తను నిరుపించుకోలేక పోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేసారు.ఇల్లంతకుంట స్పోర్ట్స్ క్లబ్ అసోసియేషన్ వారు ప్రభుత్వ సహాయంతో ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందని, గతంలో మండలం నుండి అత్యద్భుతమైన క్రీడా ప్రతిభతో మండలానికి మంచి గుర్తింపు తెచ్చారాని స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు మామిడి రాజు తెలిపారు. శిక్షణలో పాల్గొనే క్రీడాకారులకు డ్రెస్ కోడ్, శిక్షణ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు

# యువకులు క్రీడల్లో రాణించాలి

**చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు.**



రుద్రంగి మే 28 ప్రజా జ్యోతి: గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్త్ మీట్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మండల స్థాయి కబడ్డి,వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వాలీబాల్లో రుద్రంగి స్పోట్స్ క్లబ్ బి మొదటి స్థానం, బడితండా రెండవ స్థానం, కబడ్డిలో బడితండా మొదటి స్థానం, గైదిగుట్ట తండా రెండవ స్థానంలో నిలిచాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యువత చెడు వ్యసనాల వైపు పయణించడంతో వారిని సన్మార్గంలో నడిపేందుకు కృషిలో భాగంగా కబడ్డి, వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలన్నారు. యువత ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడల వల్ల క్రమశిక్షణ పెరుగుతుందని, మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రెండు జట్లను జిల్లా స్థాయిలో అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గంగం మహేష్, సినియర్ క్రీడాకారులు దయ్యాల శ్రీనివాస్, గాజుల వేణు, గంగారెడ్డి, చందు, అనిల్, రవి పోలీసు సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ పండుగ మహోత్సవం

**అమ్మవారికి బోనాలను సమర్పించుకున్న మహిళ భక్తులు**





మెట్ పల్లి ప్రతినిధి మే 28 (ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో గీతపారిశ్రామిక సహకారసంఘం అధ్వర్యంలో గత ఐదు రోజులుగా రేణుక ఎల్లమ్మ పండుగ జరుగుతోంది మంగళ వారం ఉదయం అమ్మవారి కీ బోనాలు ఎదుర్కొంటు, గౌడిషెట్టి కళాకారుల విన్యాసాలతో ఆలయం వరకు తెచ్చారు. అనంతరం కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారి నీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, టిజెయస్ నియెజికవర్గ ఇంచార్జి కంతి మెహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ జెయన్ వెంకట్,మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ లు పాల్గోని ప్రత్యేక పూజలునిర్వహించారు.ఈకార్యక్రమంలో గీతకార్మిక సంఘు నాయకులు చెట్లపల్లి సత్యనారాయణ గౌడ్,కుంట పెద్ద రాజం గౌడ్,బుసారపు లింబద్రి గౌడ్,జిల్లా రాజేంధర్ గౌడ్, లేడీ శేఖర్ గౌడ్,కుంట రాంప్రసాద్ గౌడ్,చెట్ల పెల్లి కిషోర్ గౌడ్,లేడి నాగేష్ గౌడ్,బుసారపు సాయిరాం గౌడ్,రంజిత్ గౌడ్,క్రాంతి గౌడ్,గౌడిషెట్టి పుజారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల దమ్మన్నపేటలో
# అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్**




గంభీరావుపేట మే 28 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల లో మరియు జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ తెలిపారు. పాఠశాలలోని 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపిసి, ఎంఇసి, సిఈసి, గ్రూపులలో సీట్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. పాఠశాల ప్రారంభం నుండి ప్రతి సంవత్సరం పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించామని ఇప్పటివరకు 34 మంది విద్యార్థులు బాసర ఐఐఐటిలో సీట్లు సాధించారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఉపకార వేతనాలు పొందుతున్నారు. ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలను జిల్లా స్థాయిలో సాధించడం జరుగుతుంది. 2023 –24 లో పదవ తరగతిలో ఆర్ వైష్ణవి 10 జీపీఏ.జి సోనీ 9.8 జీపీఏ. పీ మేఘన 9.7 జీపీఏ సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో MPC నందు రక్షిత 968/1000 మార్కులు, అక్షయ 962/1000 మార్కులు, అశ్విని 937/1000 మార్కులు, బైపిసి నందు గాయత్రి 934/1000 మార్కులు, సుప్రియ 902/1000 మార్కులు, మానస 897 మార్కులు, సిఇసి నందు సంధ్య 840/1000 మార్కులు, స్నేహ 832/1000 మార్కులు, మేఘన 799/1000 మార్కులు, సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ నందు B.అరవింద్ 457/470 మార్కులు, జ్యోతి 441/470 మార్కులు, దీక్షిత 437/470 మార్కులు, బైపిసి నందు రాజేశ్వరి 413/440 మార్కులు, అనూష 387/440 మార్కులు, పూజ 371/440 మార్కులు, CEC నందు అక్షయ 423/500 మార్కులు, ప్రణతి 406/500 మార్కులు, హర్షిత 397/500 మార్కులు సాధించారు. ప్రతి సంవత్సరం ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం మానవ వనరుల అభివృద్ధి శాఖ వారు అందించే ఉపకార వేతనాలు పొందుతున్నారు. ఎంసెట్లో ఉత్తమ ర్యాంకులు సాధించి ఇంజనీరింగ్ బిఎస్సి నర్సింగ్ బీఫార్మసీ కోర్సులలో ప్రవేశాలు పొందుతున్నారు.

**పీఎం శ్రీ లో భాగంగా:**

మండలంలో పీఎం శ్రీ కి ఎంపికైన ఏకైక పాఠశాల, దీని ద్వారా డిజిటల్ తరగతులలో ప్యానెల్ బోర్డుల ద్వారా విద్యా బోధన, అటల్ టింకరింగ్ ల్యాబ్ సమీకృత సైన్స్ ప్రయోగశాల, గ్రీన్ స్కూల్ ఏర్పాటు వివిధ అవగాహన కార్యక్రమాల నిర్వహణ, విజ్ఞాన విహారయాత్రల నిర్వహణ చేపట్టడం జరుగుతుంది. పీఎం యశస్వి కేంద్ర ప్రభుత్వ ఉపకార వేతనాలకు ఎంపికైన ఏకైక పాఠశాల దీనిలో భాగంగా 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అధిక ఉపకార వేతనం పొందే అవకాశం విద్యార్థులకు కలుగుతుందని తెలిపారు.



## విత్తనాల కొనుగోలు పై అవగాహన

ఇల్లంతకుంట మే 28 (ప్రజాజ్యోతి) మండలంలోని ముస్కాన్ పేట గ్రామంలో రైతులకు విత్తనాల కొనుగోలు పై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. కొనుగోళ్లప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఏఈఓ గంగా రైతులకు వివరించారు. లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు,రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలి ,విత్తన ప్యాకెట్ , బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలి,వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి,కొనుగోలు రసీదు మీద విత్తన కంపెనీ పేరు దాని రకం బ్యాచ్ నెంబర్ ప్లాట్ నెంబర్ రేటు తయారైన తేదీ ముగిసిన తేదీ వంటివి ఉన్నాయా లేదా సరిచూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రాజయ్య , కారోబార్ ప్రకాష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దులాపూర్ గ్రామంలోసివిల్ రైస్ డే

**తహసిల్దార్ జాహిద్ పాష**



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 28: మండలంలోని ఎద్దులపూర్ గ్రామంలోఈనెల 30గురువారం రోజున అంటరానితనం నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసిల్దార్ జాహిద్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన సూచించారు.

## కుంటలు చెరువు కట్టలపై పిచ్చి మొక్కలు తొలగించాలి




కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మే 28 : కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కుంటలు చెరువు కట్టలపై పిచ్చి మొక్కలు తొలగించాలి అనే వార్త ఇటీవల ప్రజా జ్యోతి పత్రికలో ప్రచురించడం జరిగింది . ఈ వార్తకు ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి స్పందించారు ఇప్పటికి కొన్ని గ్రామాల్లో గల కుంటలు చెరువుకట్టెలపై గల పిచ్చి మొక్కలను తొలగించామని ఏ గ్రామాల్లో గల కుంటలు చెరువుల కట్టలపైచెట్లు ఏ పుగా ఉన్నాయో పరిశీలించి వీలైనంత తొందరలో పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ నీచమైన చర్య

**కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్, మే 28, (ప్రజాజ్యోతి): ఫోన్ ట్యాపరింగ్ అనేది దుర్మార్గమైన చర్య అని కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ఫోన్ ట్యాపింగ్ చేయడంపై మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఎపుడైనా ఇలా జరిగిందా అని, కేటీఆర్, హరీష్ రావు నీచ సంస్కృతికి శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. కవ్వంపల్లి సత్యనారాయణ దళిత్ నాయకుడు, విద్యా వంతుడని, పవిత్రమైన వృత్తి అయిన డాక్టర్ వృత్తి నుంచి వచ్చినా ప్రజలకు సేవ చేయాలనీ రాజకీయలోకి వచ్చారన్నారు. తాను మానకొండూర్ ఎమ్మెల్యేగా రెండు, మూడు సార్లు పోటీ చేసి ఓడిపోయారని, వారు ఆర్థికంగా ఎంతో నష్టపోయారన్నారు. అలాంటివి వ్యక్తి ఫోన్ టాపరింగ్ చేసి అసెంబ్లీ ఎలక్షన్లు ఎలాగైనా మట్టి కరిపించాలని పన్నాగాం పన్నారన్నారు. ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉండొద్దని అన్నారు.

# రాష్ట్రానికి అన్యాయం జరిగితే ఊరుకోం

**సంక్షేమ పథకాలు ఎత్తివేస్తే అడ్డుకుంటాం**
**మూడు రోజుల పాటు తెలంగాణ ఆవిర్భావ వేడుకలు**
**మాజీ మంత్రి కొప్పుల**

గోదావరిఖని, మే 28 (ప్రజా జ్యోతి) రాష్ట్రంలో అధికారం మారిందని, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రానికి గాని ప్రజలకు గాని ఎలాంటి అన్యాయం చేయాలని చూస్తే ఊరుకోబోమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు. మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనేక త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, పదేళ్లపాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించడంలో రాష్ట్ర ప్రభుత్వం




అశ్రద్ధ వహించిందని ఆరోపించారు .అవతరణ వేడుకలను కూడా నామమాత్రంగా నిర్వహించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. 14 ఏళ్ల పాటు అన్ని వర్గాల ప్రజలు అనేక త్యాగాలు చేసి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం ధ్వంసం చేసే విధంగా వ్యవహరిస్తుందని కొప్పుల ఆక్షేపించారు. రాష్ట్రానికి గాని ప్రజలకు గాని అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. పేద ప్రజలకు న్యాయం జరిగేలా అమలవుతున్న సంక్షేమ పథకాలను ఎత్తివేయాలని ప్రభుత్వం చూస్తే అడ్డుకుంటామని ఈశ్వర్ హెచ్చరించారు. ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.కోరు కంటి చందర్ మాట్లాడుతూ జూన్ 1 నుంచి మూడు రోజుల పాటు ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. జూన్ 1న హైదరాబాద్ గన్ పార్క్ వద్ద సాయంత్రం ఐదు గంటల నుండి 7 గంటల వరకు అమరవీరులకు కొవ్వొత్తుల తో నివాళి అర్పిస్తామని,2న తెలంగాణ భవన్ లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని ,మూడున అన్ని జిల్లా కేంద్ర కార్యాలయాలలో పతాక ఆవిష్కరణ ,సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చందర్ చెప్పారు. ఈ కార్యక్రమాలలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల ఈ సమావేశంలో నాయకులు గోపు ఐలయ్య యాదవ్ ,మాదాసు రామ్మూర్తి, అచ్చే వేణు ,చిలకలపల్లి శ్రీనివాస్ ,మెతుకు దేవరాజ్ , బక్కి కిషన్ బక్కి కిషన్, అదర్ సండే సన్మారావు పాల్గొన్నారు.

# క్రీడలలో గెలుపు ఓటములు సహజం



ఇల్లంతకుంట మే 28 (ప్రజాజ్యోతి)క్రీడల వలన స్నేహభావం పెంపొందుతున్నది అని క్రీడాకారులు గెలుపు ఓటములను పరిగణనలోకి తీసుకోకుండా క్రీడల్లో నైపుణ్యత సాధించాలని సిరిసిల్ల రూరల్ సీఐ సదన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన దోస్తీ క్రీడల పోటీల్లో వాలీబాల్ విజేతగా వంతడుపుల, రన్నర్ గా రేపాక జట్టు, కబడ్డీ విజేతగా రేపాక జట్టు, రన్నర్ గాలి పెల్లి జట్లు నిలిచాయి. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిరిసిల్ల రూరల్ సీఐ సదన్ కుమార్ హాజరయ్యారు. స్థానిక ఎస్సై లింగంపల్లి రాజుతో కలిసి విజేతలుగా నిలిచిన జట్లకు పదివేల రూపాయల ప్రైజ్ మనీతో పాటు ట్రోఫీ మెడల్, రన్నర్ గా నిలిచిన జట్లకు 5000 రూపాయలతో పాటు ట్రోఫీ మెడల్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సదన్ కుమార్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని గెలిచిన ఓడిన ముందుకు సాగాలన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని అన్నారు. ఎస్సై లింగంపల్లి రాజు మాట్లాడుతూ మండల క్రీడాకారుల నుండి మంచి స్పందన రావడం అభినందనీయమన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువులతో పాటు క్రీడల్లో రాణించి కుటుంబానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ పోటీలలో వాలీబాల్ కు 20చట్లు కబడ్డీకి 16 జాట్లు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు సానబాబు ,మామిడి శ్రీనివాస్, శ్రీనివాస్ నాగరాజు పోలీస్ సిబ్బంది క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


# అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కౌన్సిలర్

జమ్మికుంట, మే28( ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారంలోని సర్వే నెం. 368 కుంట శిఖం భూమి 0-33 గుంటలు కబ్జా జరిగిందని జమ్మికుంట మున్సిపాలిటీ కౌన్సిలర్ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని గొడుగు సారయ్య అన్నారు.. ఈ సందర్భంగా గొడుగు సారయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామ శివారులో సర్వేనెంబర్ 368 లో ప్రభుత్వ భూమి ఉన్నది. ఈ సర్వే నెంబర్లలో కొంత భూమిని తమ తాతల,ముతాతల నుండి వ్యవసాయం చేసుకుంటున్నాం..ఈ క్రమంలో 2005 సంవత్సరంలో రెవెన్యూ అధికారులు తన భార్య ఈశ్వరమ్మ పేరు మీద ఫైనల్ పట్టా సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. దీంతో పాటు 2001 నుండి 2010 వరకు పహానిలో





పట్టా కబ్జాకు రావడం జరిగింది. ఇవన్నీ ఆధారాలు ఉన్నప్పటికీ ధర్మారం 1వ, వార్డు కౌన్సిలర్ బొంగోని వీరన్న అనే వ్యక్తి ఇట్టి భూమిని తాను లాక్కునేందుకు చేస్తున్న ప్రయత్నంలోనే భాగంగా అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆరోపించారు...ఈ సర్వే



నంబర్ కు సంబంధించిన ఫైనల్ పట్టా సర్టిఫికెట్, పహాని నకలు, భూమిశిస్తూ రసీదులు ఇందు వెంట జత పరచుచున్నాని అన్నారు..దీనితో అధికారులు ప్రజలు గమనించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట మే 28 (ప్రజాజ్యోతి)తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని టీడీపీ కరీంనగర్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు



అన్నాడి నరేందర్ రెడ్డి. మండల కేంద్రంలో ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పండ్ల పంపిణీ చేపట్టారు .ఈ సందర్భంగా అన్నాడి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల కాలంలో అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దేనని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేతిరెడ్డి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు ఎర్రోజు కిషన్, టిడిపి మండల అధ్యక్షుడు ఎల్లోజి , దొమ్మటి లక్ష్మణ్, ఎండి ఇస్మాయిల్, బాలయ్య మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కోతలు నిరసిస్తూ రైతుల నిరసన

**వ్యవసాయ అదికారిని నిలదీసిన రైతన్నలు**



మెట్ పల్లి ప్రతినిధి మే 28 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదురు గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని తూకం వేసే సమయం లో రెండు కిలోలు ఎక్కువ జోకీ తరుగు పేరిట నష్టం చేస్తున్నరని మంగళవారం వ్యవసాయ అదికారులు రైతులతో సమావేశం నిర్వహించేందుకు వచ్చిన ఎఇఓ రవళిక ను నిలదీశారు.ఈకార్యక్రమంలో గ్రామ రైతులు గోదురు మురళి, సురుకంటి కమలాకర్ రెడ్డి మాదం భూమన్న, పత్తి గంగాధర్ ఎడిపెల్లి శ్రీనివాస్, అరిపిల్లి నర్సయ్య, ఓంకార లక్ష్మణ్, నల్ల గోపి, నవీన్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ఎన్టీ రామారావు జయంతి

మెట్ పల్లి ప్రతినిధి మే 28 (ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో మంగళవారం టిడిపి పార్టీ ఆవిర్భవ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జయంతి వేడుకను పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గం టిడిపి పార్టీ ఇన్చార్జి మానుక ప్రవీణ్ కుమార్, పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన పేదలకు పెన్నిధిగా ఎనలేని సేవలు చేశారన్నారు. రాజకీయాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పనితీరుపై అడిగే ప్రశ్నించే గొంతువగా ప్రజలను ముందుకు నడిపారని అన్నారు. పేదలకు రెండు రూపాయల కిలో బియ్యం ఆనాడు నూతనంగా చేపట్టిన పథకం రామారావు చేసిందేననిఅన్నారు.ఈకార్యక్రమంలో కోరుట్ల టిడిపి పట్టణ అధ్యక్షులు మానూక ప్రవీణ్ కుమార్, మహమ్మద్, రఫీ ఉద్దీన్ , మహాదేవ్ పాతర్ల విజయకుమార్, గజ్జల్లి గణేష్, పాతర్ల విజయ్, కొము రవెల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

### వన్ అండ్ త్రీ ఇంక్లైన్ ను తనిఖీ చేసిన డిడిఎంఎస్ అధికారులు




గోదావరిఖని, మే 28 (ప్రజా జ్యోతి) డిడిఎమ్ఎస్(మైనింగ్) అధికారి బి. వెంకన్న ఆర్ జి వన్ జీడికే1&3 ఇంక్లైన్ మంగళవారం తనిఖీ చేశారు. జిడికే1 ఏజెంట్ బి.సైదులు, ఆర్ జీవన్ ఏఎస్ఓ డి.బైద్య, ఆఫీసియేటింగ్ మేనేజర్ పి.శ్రీనివాస రావు తో కలిసి జిడికే-1 గనిని పరిశీలించారు . గని ఉపరి తల ప్రాంతాలు, గోదావరి నదీ మానిటరింగ్ స్టేషన్, తనిఖీ చేశారు .రికార్డులు, రుతుపవనాల ముందుస్తు సన్నాహక పనులకు సంబంధించి ప్రణాళికలు, ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న ఏరియా లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు . తగిన సలహాలు సూచనలు అందజేశారు .ఈకార్యక్రమంలో పి.శేఖర్ పి.ఈ,ఎన్.శ్రీను ,వి ఓ,ఐ.శ్రీనివాసు జూనియర్.,ఏ.సురేష్ ఓ(మైనింగ్), హెచ్ ఓ యం పి.కమలాకర్ ఉన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

**సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి**



సుల్తానాబాద్ మే 28 (ప్రజా జ్యోతి) నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పాలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి రైతులు పంటలు పండిస్తారని అలాంటి రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు విధిగా కంపెనీ విత్తనాలను విక్రయించాలని ప్రతి విత్తనం బస్తాకు విధిగా బిల్లును అందించాలని ఎట్టి పరిస్థితిలో బిల్లులు లేకుండా విక్రయించవద్దని అలాగే తప్పకుండా కంపెనీ విత్తనాలను విక్రయించాలని తాము నిత్యం తనిఖీలు నిర్వహిస్తామని తనిఖీలలో పట్టుపడితే షాప్ లైసెన్స్ సీజ్ చేయడంతో పాటు దుకాణం యజమానిపై విక్రయించిన విత్తనాలపై కేసులు నమోదు అవుతాయని ఎట్టి పరిస్థితిలో నకిలీ విత్తనాలను విక్రయించద్దని అన్నారు అనంతరం ప్రతి ఒక్కొక్క షాపును క్షుణ్ణంగా పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రావణ్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సకాలంలో జనుము, జీలుగ, పచ్చిరొట్ట విత్తనాలని రైతులకు అందించాలి

**రైతులకు అందుబాటులో లేని విత్తనాలు**
**నిత్యం విత్తనాల కోసం పడిగాపులు కాస్తున్న అన్నదాత**
**రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం**
**జీలుగ,జనుము,పచ్చిరొట్ట విత్తనాలు ఎక్కడ?**
**పిఎసిఎస్ చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి**



మల్లాపూర్ మే 28 ప్రజా జ్యోతి: వానకాలం పంటకు ముందే జనుము,జీలుగ,పచ్చిరొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ఏర్పాట్లు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారాని పిఎసిఎస్ చైర్మన్ లు నేరెళ్ల మోహన్ రెడ్డి,బద్దం అంజిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మల్లాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు సకాలంలో జనుము, జీలుగ, పచ్చిరొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. వానకాలం సాగుకు సమాయం అవుతున్న తరుణంలో విత్తనాలు అందుబాటులో లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వంపై రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారని, సకాలంలో విత్తనాలు అందకపోతే రైతులతో మమేకమై ధర్నాకు దిగుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల కేంద్రాల్లో ఉన్న ఆగ్రోస్ వద్ద రైతులు బారులు దీరి కనిపిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని మండిపడ్డారు. రైతన్న కష్టాన్ని చూసి సకాలంలో విత్తనాలని అందించి రైతుల కష్టాన్ని తీర్చాలని అన్నారు.అలాగే రైతుబంధు నిధులని జూన్ మొదటి వారంలోనే విడుదల చేయాలని రైతులకి పెట్టుబడి కి ఉపయోగపడతాయని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు మండలాధ్యక్షుడు కొమ్ముల జీవన్ రెడ్డి,మాజీ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ డబ్బా రమేష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు క్యాతం జీవన్ రెడ్డి,బొక్కల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పలువురి ఆర్థిక సహాయం

ముస్తాబాద్ మే 28(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో సోమవారం రోజున సాధాల శంకర్ ఆర్థిక ఇబ్బందులతో చిప్పలపల్లి గ్రామంలో ఉరివేసుకొని మరణించడం జరిగింది.అతడు నిరుపేద, అతనికి ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు అతని యొక్క భార్య మానసికంగా మంచిగా లేదు అని గ్రహించి చిప్పలపల్లి గ్రామంలోని కొందరు యువకులు గ్రామంలోని పెద్దమనుషులు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేశారు.గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు, విద్యాసాగర్ రావులకు ఇట్టి విషయం తెలపగా ఆయన మంచి మనసుతో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం



చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మాచెట్టి లచ్చయ్య 5000 రూపాయలు,జూకంటి హనుమంత రావు ఐదువేల రూపాయలు,మాజీ సర్పంచ్ తాడెపు జ్యోతి ఎల్లం 3,000, అదేవిధంగా ఎవరికి తోచిన విధంగా వారు ఆర్థిక సాయం చేశారని,ఇప్పటివరకు 60,000 అయినాయి ఎవరైనా ఇంకా ఆర్థిక సాయం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో తాడేపు ఎల్లం, గాడిచర్ల దేవయ్య,మాచెట్టి లచ్చయ్య,కోమటి రాజమల్లు, జంగా బాపురెడ్డి,గాడిచెర్ల కిషన్, గాడిచర్ల రామచంద్రం, గాడిచర్ల భరత్,పురం రాజిరెడ్డి,గాడిచర్ల నరసింహులు,గాడిచర్ల నరేష్, సుద్దాల దేవయ్య,గ్రామంలోని కుల పెద్ద నాయకులు యువకులు పాల్గొన్నారు. ముఖ్యంగా చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు,విద్యాసాగర్ రావులకు చిప్పలపల్లి గ్రామం తరపున ధన్యవాదాలు తెలిపారు.మృతుని కుటుంబ సభ్యులు దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## సింగరేణి భూ సేకరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే- 28: సింగరేణి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పెండింగ్ భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, రామగిరి మండలంలోని సుందిళ్ల ముస్త్యాలల గ్రామాలలో సింగరేణి పరిధి క్రింద గతంలో చేపట్టిన భూసేకరణ ప్రక్రియ ఎంజాయ్మెంట్ సర్వే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో సింగరేణి ఆర్.జే.ఎం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**నకిలీ విత్తనాల నియంత్రణకు**

## టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు

**.జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి**

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే -28: జిల్లాలో నకిలీ విత్తనాలు నియంత్రణకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం సహాయ వ్యవసాయ సంచాలకులు పెద్దపల్లి విత్తన ధ్రువీకరణ అధికారి మంథని పోలీసు అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని, వీరు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని, రైతులు ఎవరైనా బిజి-3, హెచ్.టి ప్రతి విత్తనాలు రాత్రి వేళల్లో గ్రామాల్లో తిరిగి అమ్మే విత్తనాలు గురించి సమాచారం తెలిస్తే టాస్క్ ఫోర్స్ అధికారులు పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు యం శ్రీనాథ్ 7288894148, కరీంనగర్ విత్తన ధ్రువీకరణ అధికారి యం కిషోర్ కుమార్ 7288879669, మంథని అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్ పి. మల్లయ్య 9440461918 ఫోన్ నెంబర్ లకు సమాచారం అందించాలని, అధికారులకు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును, నకిలీ విత్తనాలు అరికట్టడంలో ఎవరైనా తమకు తెలిసిన సమాచారం ఉంటే అందించి రైతు సంక్షేమానికి తోడ్పడగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలో గెలవండి

**జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి**

మల్లాపూర్ మే 28 ప్రజా జ్యోతి: రాష్ట్రంలో గత ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా ఫోన్ ట్యాపింగ్ చేసి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ని ఓడించారాని జిల్లా కిషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మల్లాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. కోరుట్ల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మాజీ ముఖ్యమంత్రి కుటుంబం ఒకటి కావున కోరుట్లలో కల్వకుంట్ల ఓడిపోతే తమ ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఓటమికి కావలసిన ప్రతి విషయాలను ఫోన్ ట్యాపింగ్ ధ్వారా సేకరించి నర్సింగరావు గెలుపును ఆపి వాళ్ళ అభ్యర్థిని గెలిపించడానికి నానా ప్రయత్నాలు చేసి గెలిచారని పేర్కొన్నారు. ఇది రాజ్యాంగానికి విరుద్ధమని ఫోన్ ట్యాపింగ్ చేయడం వల్లే కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే గెలిచారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజాస్వామ్యంలో రాజ్యాంగానికి కట్టుబడి గెలవాలని ఛాలెంజ్ విసిరారు. దమ్ముంటే కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే పదవిలో రాజీనామా చేసి తమ అభ్యర్థి పై గెలవండి అని డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ చేసిన అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా మండల పక్షాన కోరారు.ఈ కార్యక్రమంలో పుంద్ర శ్రీనివాసరెడ్డి, మిట్టపల్లి జీవన్ రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, కడకుంట్ల సాయి, నర్సయ్య,నల్ల బాపురెడ్డి, గడ్డం లక్పతి రెడ్డి, గడ్డం శ్రీధర్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మామిడి లక్ష్మారెడ్డి, శుద్ధపల్లి మల్లయ్య, కొంపల్లి రాకేష్, మహమ్మద్ రఫీ,ఎర్ర భూమయ్య, కొత్తపల్లి జలపతి రెడ్డి, పోతు శేఖర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయుత

**10 వేల ఆర్థిక సహాయం చేసిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్**

కొనరావుపేట మే 28 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఇటీవలే ఉపాధి హామీ పనులకు వెళ్లి మట్టి పెళ్ళలూ మీద పడి మారుపాక రాజవ్వ అనే ఉపాధిహామీ కూలి మృతి చెందింది. విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ బాధిత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గొట్టే రామచంద్రం, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు, మానుక వీరమల్లు, సందు రవి బాబు, బొల్లారం తిరుపతి, బెంద్రం శ్రీనివాసరెడ్డి,జిన్నా అనీల్ , ఆకుల నాగరాజు, నేరేళ్ల లింబన్న అంబోజి లక్ష్మీనారాయణ, నోముల భాస్కర్ రెడ్డి ,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అపార అయోధ్య కి వెలిచాల భారీ విరాళం

**ఆలయ అభివృద్ధి కి 2 లక్షలు అందజేత ఆలయ కార్యనిర్వాహణాధికారి సుధాకర్**



జమ్మికుంట, మే28( ప్రజా జ్యోతి): ఇల్లందకుంట అపర అయోధ్య శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు కొన్ని రోజుల క్రితం విరాళం ప్రకటించి మంగళవారం 2లక్షలు అందజేశారని ఆలయ కార్యనిర్వాహణాధికారి కె సుధాకర్ తెలిపారు....శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో ఎంపీ అభ్యర్థిగా గెలుపొందినట్లయితే ఆలయ అభివృద్ధికి తన వంతుగా మరిన్ని నిధులు తీసుకువచ్చి భక్తుల సౌకర్యార్థం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని వెలిచాల రాజేందర్ తెలిపినట్లు వివరించారు.

## భావిలో దూకి వ్యక్తి బలవన్మరణం





మల్యాల, మే 28 (ప్రజా జ్యోతి) మల్యాల మండల కేంద్రలో నివసిస్తున్న కొక్కుల నగేష్(58) మంగళవారం వ్యవసాయ బావిలో దూకి బలవన్మరణం చెందాడు.కొడిమ్యాలకు చెందిన నగేష్ కుటుంబంలో సభ్యులతో జీవన ఉపాధి కోసం మల్యాల జీవిస్తున్నాడు.నగేష్ కు 4 కుమార్తెలు 2 కుమార్తెలకు వివాహమైంది.మద్యానికి బానిసైన నగేష్ భార్యతో గొడవపడి ఆత్మహత్య చేసుకుంటానని వెళ్లి మధ్యాహ్న సమయంలో చిన్న కూతురు పూజితకు ఫోన్ చేసి గ్రామ శివారులోని ముకుంద మల్లయ్య బావిలో దూకి ఆత్మ చేసుకుంటున్నని ఫోన్ చేశాడని అతని కోసం వెతుక్కుంటూ వెళ్లే వరకు బావి వద్ద అతని వస్తువులు కనిపించడంతో వెతకగా అప్పటికే మరణించాడని పోలీసులుకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అబ్దుల్ రహీం తెలిపారు.

# మే 31 నాటికి కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలి

**కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

**జూన్ 3న ట్రయిల్ కౌంటింగ్ నిర్వహణ**

**జూన్ 4 న ఉదయం 8 కు పోస్టల్ బ్యాలెట్ లతో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం**

**4 అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ హాళ్లలో తల 14 టేబుల్స్ ఏర్పాటు**

**రామగిరి కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే -28: మే 31 నాటికి పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్, ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గళవారం కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలను అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి సందర్శించి కౌంటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మే 31 నాటికి ఏర్పాట్లు పూర్తి చేసి కౌంటింగ్ కేంద్రాన్ని సన్నద్ధం చేయాలని, కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, జూన్ 3న ట్రయల్ కౌంటింగ్ నిర్వహించాలని అన్నారు. రామగిరి జేఎన్టియూ మంథని కళాశాలలో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఉన్న రామగుండం, పెద్దపల్లి ధర్మపురి, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ హాళ్ళను పరిశీలించిన కలెక్టర్ ప్రతి హాల్ లో 14 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. రామగిరి జేఎన్టీయూ కళాశాలలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ఉంటుందని, దీనికోసం ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హాల్ ను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. అనంతరం రామగిరి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ తనిఖీ చేసి, స్ట్రాంగ్ రూమ్ సీజ్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి గంగయ్య, మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్, కౌంటింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తరలింపుపై పర్యవేక్షణ కరువు

**తక్కువ రేటుకు కొనుగోలు చేసి డంపు చేస్తున్న వ్యాపారులు**

**పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు**



రాయికల్, మే 28 (ప్రజాజ్యోతి) : రాయికల్ మండలంలో అక్రమంగా నల్ల మట్టిని తరలిస్తూ కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. రైతుల పేరు చెబుతూ మట్టిని తరలించి ఇతర ప్రాంతాల్లో రహస్యంగా డంప్ చేస్తూ తర్వాత అవసరాలకు విక్రయిస్తూ దర్జాగా వ్యాపారం చేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే... రాయికల్ మండలంలోని వస్తాపూర్, సింగరావుపేట గ్రామాల శివారు నుంచి కొందరు వ్యాపారులు రైతుల పేరిట నల్ల మట్టిని ఇష్టానుసారంగా తరలిస్తున్నారు. తక్కువ రేటుకే కొనుగోలు చేసి చివరి ప్రాంతాల్లో ఆ మట్టిని నిలువ ఉంచుతున్నారు. సాధారణంగా ఈ నల్ల మట్టిని ఎక్కువ శాతం ఇటుక బట్టీలకు విక్రయిస్తూ ఉంటారు. కానీ కొందరు వ్యాపారులు డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఎక్కువ మొత్తంలో నల్లమట్టిని తరలిస్తూ దర్జాగా వ్యాపారం చేసుకుంటున్నారు. ఇప్పుడు అవసరం ఉన్న స్థాయి కంటే ఎక్కువ మొత్తంలో నల్లమట్టిని సేకరిస్తూ డాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ నిలువ చేస్తున్నారు. రైతులకు అదే నల్ల మట్టి అవసరం ఉంటే ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పుకు రూ. 800 చొప్పున, ఇతర అవసరాలకు మాత్రం కేవలం రూ. 400 చొప్పున ఇష్టానుసారంగా విక్రయిస్తున్నారు. అయితే సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే మండలంలో జోరుగా అక్రమ మట్టి వ్యాపారం జరుగుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. నిబంధనలను పూర్తిగా ఉల్లంగించి వ్యాపారులు తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఎప్పటికైనా సంబంధం శాఖ అధికారులు పట్టించుకోని అక్రమ మట్టి వ్యాపారాన్ని అడ్డుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

**జైశ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణ తో మార్మోగిన కనగర్తి**

**అడుగడుగున హనుమాన్ కి మంగళ హారతులు ఇచ్చిన మహిళలు**





జమ్మికుంట, మే28 ( ప్రజా జ్యోతి): ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో మంగళవారం హనుమాన్ మాల ధారణ స్వాములు హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.. హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా మండలం అర్థమండలం హనుమాన్ మాల ధరించి నిష్ఠ నియమాలతో స్వామివారి పూజిస్తున్నా క్రమంలో హనుమాన్ విగ్రహానికి ఆలయ అర్చకులు లంక నారాయణస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి శోభయాత్ర నిర్వహించారు..ఈ సందర్భంగా హనుమాన్ చిత్రపటంతో ఊరు పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొబ్బరికాయలు మంగళహారతులతో మొక్కులు చెల్లించుకున్నారు ..ఈ కార్యక్రమంలో గురు స్వాములు తాల్లపెల్లి శ్రీనివాస్,బుర్ర మల్లయ్య, శ్రీనివాస్, కంచం సది, వేముల స్వామి,కొత్తగట్టు రాజు సుమారు 70 మంది స్వాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఈత వనం



జగిత్యాల ప్రతినిధి, మే 28 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని సిరికొండ, మద్దునూరు గ్రామాల శివారులో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం జరిగి ఈతవనం దగ్ధం అయ్యింది. ఈ రెండు గ్రామాలకు చెందిన గీత కార్మికులకు ఉపాధి అందించే ఈతవనంలో గుర్తుతెలియని వ్యక్తుల వల్ల భారీ అగ్నిప్రమాదం సంభవించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దాదాపు 300 పైచిలుకు ఈత చెట్లు కాలిపోయి గీత కార్మికులకు భారీ నష్టాన్ని కలిగించిందని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన జరగడం వల్ల మద్దునూరు సిరికొండ గ్రామాలకు చెందిన దాదాపు 100 మంది గీతా కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వేసవి కాలం కావడంతో గుర్తుతెలియని వ్యక్తులు పొలాలలో చెత్త చెదారం కాల్చడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. ఈ అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించిన బుగ్గారం మండలం గౌడ సంఘం అధ్యక్షుడు మూల శ్రీనివాస్ గౌడ్ బాధిత కార్మికులను పరామర్శించారు. అదేవిధంగా బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారికి తగిన ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి దోషులపై చర్యలు తీసుకోవాలని మూల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.